# సూర్య

17వ వసంతంలోకి

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

శనివారం 2 మార్చి 2024 | పేజీలు : 9


## కళాశాలల నిర్మాణానికి స్థలం గుర్తిస్తాం

### మౌలిక వసతులు కల్పస్తాం : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 01)ః మల్కాజ్గిరి, కూకట్ పల్లి లలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల భవన నిర్మాణానికి స్థలము గుర్తించి త్వరలోనే నిర్మాణము చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ తెలిపారు. మిగతా 2లో

## పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలి

- జిల్లాల్లో ఇంటర్,పదవతరగతి పరీక్షలు
- ఎలాంటి పొరపాట్లు లేకుండా తీసుకోవాలి
- వీసీలో సిఎస్ శాంతికుమారి
- పరీక్ష కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలి : డిజిపి రవిగుప్తా
- కలెక్టరేట్ నుంచి వీసీలో పాల్గొన్న కలెక్టర్ నారాయణ రెడ్డి తదితరులు









వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్ (మార్చి01)ఃజిల్లాలలో జరిగే పదవ తరగతి , ఇంటర్మీడియట్ పరీక్షలు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పరీక్షలు సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతికుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం ఆమె హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో ఇంటర్మీ డియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలకు సంబంధించి ఏలాంటి లీకేజీ మాల్ ప్రాక్టీస్ లేకుండా చూసుకోవాలని అన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎట్టి పరిస్థితులలో మొబైల్ ఫోన్ ను అనుమతించవద్దని, మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రానికి బయట ఉంచాలని తెలిపారు. ఒకవేళ ఎక్కడైనా పరీక్ష కేంద్రాల్లో పొరపాట్లు జరిగినట్లయితే సంబంధిత పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటిండెంట్ లు బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. పరీక్షల సందర్భంగా ఏలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా పరీక్షలకు సంబంధించి వచ్చే అపోహలు,అవాస్తవల పై తక్షణమే స్పందించేందుకు జిల్లా స్థాయిలో క్విక్ రెస్పాన్స్ టీమ్ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎస్పీలు వీటి పై స్పందించి సరైన సమాచారం అందించాలని, ఇందుకుగాను సరైన నియంత్రణ చర్యలను చేపట్టాలని అన్నారు .పరీక్షలపై జిల్లా కలెక్టర్లు ప్రతిరోజు సమీక్షించాలని తెలిపారు. రాష్ట్ర డి జి పి రవి గుప్తా మాట్లాడుతూ.... అన్ని, మొబైల్ ఫోన్ల విషయంలో పోలీసు అధికారులు కచ్చితంగా వ్యవహరించాలని, ఎట్టి పరిస్థితుల్లో మొబైల్ ఫోన్ లను సెంటర్లలోకి అనుమతించవద్దని, అదేవిధంగా సమస్యాత్మక పరీక్ష కేంద్రాల విషయంలో మరింత ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వెంకటేశం మాట్లాడారు. ఈ వీడియో కాన్ఫరెన్సు లో జిల్లా నుండి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అడిషనల్ ఎస్ పి మురళీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రథమ చికిత్స చేయాల్సింది పోయి

## ఎంబీబీఎస్ స్థాయిలో ఆర్ఎంపీల వైద్యం

- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆర్ఎంపీలు
- టెస్టుల పేరిట అందిన కాడికి దండుకుంటున్నట్లు ఆరోపణలు
- ఇష్టారాజ్యంగా మెడికల్ షాపులు ఏర్పాటు
- కోట్ల రూపాయలకు ఎదిగిన ఆర్ఎంపీలు : తాళ్లపల్లి రమేష్ గుప్త



వైద్యో నారాయణో హరి అంటారు. వైద్యున్ని జనం దేవునితో పోల్చుతారు. అలాంటి వైద్య వృత్తికి కొందరు ఆర్ఎంపీలు మాయని మచ్చ తెస్తున్నారు. ప్రథమ చికిత్స చేయాల్సిన ఆర్ఎంపీలు డాక్టర్ల అవతారమెత్తి శస్త్రచికిత్సలు చేస్తున్నారు. వయసు పైబడిన వారు కడుపు నొప్పితోనో లేక మోకాళ్ల నొప్పితోనో లేక ఇంకా ఏదైనా సమ స్యతోనో గ్రామాలలో ఉన్న ఆర్ఎంపీల వద్దకు వైద్యం కోసం వెళితే ఫస్టైడ్ చేసి పంపించాల్సిన ఆర్ఎంపీలు వివిధ రకాల స్టెరాయిడ్స్ ఇవ్వడంతో అవి రోగులకు ప్రాణాం తకంగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 1) : మిగతా 3లో

## ధరణి సమస్యలపై స్పెషల్ డ్రైవ్ మరిన్ని రోజులు పెంచాలి

### - జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి -గత ప్రభుత్వంపై విమర్శలు మాని అభివృద్ధిపై దృషి సారించాలి



కందుకూరు, మేజర్న్యూస్ ( మార్చి 01): రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్లో పెండింగ్ ధరఖాస్తుల పరిష్కారంపై ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ చేపట్టిందని 9 రోజులు కాకుండా మరిన్ని రోజులు కేటాయించాలని కందుకూరు జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...కందుకూరు మండలంలోనే 4 వేల పైగా ధరణి ఫైల్స్ పెండింగ్లో ఉన్నాయని, ప్రభుత్వం 1వ తేది నుండి 9 వ తేది వరకు సమయం కేటాయించడం సబబుకాదన్నారు. 9 రోజులలో 3 రోజులు ప్రభుత్వం సెలవులు ఉన్నాయని మిగితా ఆరు రోజులలోపెండింగ్లో ఉన్న నాలుగు వేల ధరఖాస్తులు ఎలా పూర్తి చేస్తారని ప్రశ్నించారు. స్పెషల్ డ్రైవ్ను మరిన్ని రోజులు పొడిగిస్తే రైతులు సమస్యలు పరిష్కారం అవుతాయని జంగారెడ్డి పేర్కొన్నారు. గత ప్రభుత్వంపై విమర్శలు మాని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తి చేసే విధంగా కృషి చేసి, అభివృద్దిపై దృష్టి సారించాలని జడ్పీటీసీ సూచించారు.

## రాజేందర్రెడ్డికి జోహార్లు అర్పించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే..



చేవెళ్ల, మేజర్న్యూస్(మార్చి 1) ః దివంగతనేత పట్నం రాజేందర్రెడ్డి 36వ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్రెడ్డి, జడ్పీచైర్పర్సన్ అనితాహరినాథ్రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్రెడ్డి, షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్రెడ్డిలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజేందర్రెడ్డి అమర్ హే అంటూ పెద్ద ఎత్తున్న నినాదాలు చేశారు. రాజేందర్రెడ్డి జ్ఞాపకార్థంగా ప్రజలకు పలు సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోసైటి చైర్మెన్ దేవర వెంకట్రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి, మాజీ ఎంపీపీ మంగలి బాల్రాజ్, నియోజకవర్గం మాజీ యూత్ అధ్యక్షులు వనం లక్ష్మికాంత్రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, నరేందర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మాసన్నగారి మాణిక్యరెడ్డి, బ్యాగరి నర్సింలు, నాయకులు కుంచం కుమార్, మంగలి యాదగిరి, రఘువీర్రెడ్డి, రామేశ్వర్రెడ్డి, టేకులపల్లి శ్రీనివాస్, మల్గారి మల్లారెడ్డి, నరేందర్, పడాల ప్రభాకర్, మంగలి శ్రీనివాస్, వెంకటేశ్, చందు, రాంప్రసాద్, ఎల్లయ్య, రవీందర్ తదితరులు ఉన్నారు.



## కళాశాలల నిర్మాణానికి స్థలం గుర్తిస్తాం

**మొదటిపేజీ తరువాయి...** శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేటులోని సమావేశ మందిరంలో జిల్లా కాలేజీల విద్యా అభివృద్ధీ,వాటి నిర్వహణపై డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ లతో కూడిన కమిటీ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. డిగ్రీ కళాశాలలలో మౌలిక వసతులు, వాటి నిర్వహణపై కలెక్టర్ గౌతం మాట్లాడుతూ... మల్కాజ్గిరి, కూకట్పల్లి మండలాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల భవన నిర్మాణానికి అవసరమైన స్థలాలను గుర్తించి త్వరలోనే నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మల్కాజ్గిరిలో ఒకే భవనంలో జూనియర్, డిగ్రీ కళాశాలలు నిర్వహిస్తున్నామని, విద్యార్థులకు సరిపడా స్థలం, అవసరమైన నీటి వసతి లేదని ప్రిన్సిపాల్ లు తెలుపగా, కళాశాల నిర్మాణానికి స్థలం గుర్తిస్తామని, మౌలిక వసతులు కల్పిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. కళాశాలలో ఈ విద్యా సంవత్సరం లో జరిగిన ప్రవేశాల గురించి ప్రిన్సిపల్స్‌ను అడిగి తెలుసుకున్నారు. వచ్చే విద్యాసంవత్సరంలో అన్ని డిగ్రీ కోర్సు లలో విద్యార్థుల శాతాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్స్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపల్స్ అలివేలు మంగమ్మ, శైలాజా, సునీత, సుమలత, కళాశాలల కో- ఆర్డినేటర్ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రగతిరథ చక్రాలు.. పంచాయతీ కార్యదర్శులు..!

**- పని భారంతో సతమతమవుతున్న వైనం - పని ఒత్తిడి తగ్గించి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి పంచాయతి కార్యదర్శుల మొర**

నందిగామ, మేజర్‌న్యూస్ (మార్చి 01): గ్రామపంచాయతీ అభివృద్ధికి, ప్రభుత్వాలు అమలుచేసే సంక్షేమ పథకాలు అర్హులకు దక్కేలా చర్యలతో పాటు, స్థానిక ప్రజా సమస్యల పరిష్కారంలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర ఎంతో కీలకమైనది. ప్రగతి రథచక్రల్లా ప్రతిరోజు ఉదయం 6 గంటలకు పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా ఇంటింటికి తిరిగి తడి పొడి చెత్త సేకరణ మొదలు సాయంత్రం ఉద్యోగ బాధ్యత ముగింపు వరకు అధికారులు అప్పగించిన పనుల సమర్థవంతంగా పూర్తిచేయడంలో పంచాయతి కార్యదర్శులు పనిభారంతో తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలలో లబ్ధిదారుల ఎంపిక వరకు పంచాయతీ కార్యదర్శులు ముఖ్య భూమిక పోషిస్తున్నారనేది వాస్తవం. జిల్లా, డివిజనల్, మండల స్థాయి అధికారుల మార్గదర్శకాల మేరకు తమకు అప్పగించిన విధుల్లో భాగంగా పంచాయతీలో ప్రతిరోజు చెత్తను సేకరించడం, పంచాయతీ సిబ్బందికి రోజువారి విధులు అప్పగించడం, ప్రజలకు కావాల్సిన ధ్రువీకరణ పత్రాలు అందజేయడం, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పంచాయతీల్లో విధిగా బ్లీచింగ్ పౌడర్ చల్లించడం, దోమల నివారణకు మందుల పిచికారి చేయించడం, ఇంటి పన్నులు వసూలు చేయడం, విద్యుత్ మీటర్లకు సంబంధించిన ధృవపత్రాలు అందజేయడం, పంచాయతీలో నిర్వహిస్తున్న ఎన్‌ఆర్‌ఈజిఎస్ పనుల పర్యవేక్షణ, ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండ చర్యలు, డంపింగ్ యార్డుల నిర్వహణ, పల్లె ప్రకృతి వనాల సంరక్షణ, పంచాయతీ పరిధిలో మురుగునీటి నిలువ లేకుండా డ్రైనేజీ మరమత్తు పనులు చేపట్టడం, వీధిలైట్ల ఏర్పాటు, పంచాయతీలోని ప్రజల జనన, మరణ నమోదు ప్రక్రియ, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన, వైద్యుల సహకారంతో వైద్య శిబిరాలు ఏర్పాటు, మంచినీటి పైపుల లీకేజీ మరమ్మతులు చేయించడం, వాటర్ ట్యాంకుల క్లీనింగ్, ప్రభుత్వ స్థలాలు కబ్జా కాకుండా చూడటం, ఇంటింటికి తిరిగి మరుగుదొడ్ల, ఇంకుడు గుంతల పై అవగాహన కల్పించడం, పంచాయతీ ట్రాక్టర్ల పనితీరును పరిశీలించడం, ట్రాక్టర్‌కు కావాల్సిన డిజిల్‌ను సమకూర్చడం వంటివే కాకుండ పంచాయతీల్లో నిర్వహిస్తున్న అభివృద్ధి పనుల పర్యవేక్షణ వంటివాటితో గ్రామపంచాయతీల అభివృద్ధికి పంచాయతి కార్యదర్శులు ఎన్నో రకాలుగా సేవలు అందిస్తూ చాలీచాలని, సమయానికి అందని వేతనాలతో సతమతమవుతున్నారు.తెలంగాణలో నూతనంగా అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శుల ఇబ్బందులు, సమస్యలను గుర్తించి తగిన న్యాయం చేయాలని వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు కోరుతున్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల కృషి : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల కృాషి చేస్తున్నానని, పార్టీ నాయకులు కార్యకర్తలు అండతో సమస్యలను తెలుసుకుంటూ తక్షణమే పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పేర్కొన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద ను మర్యాదపూర్వకంగా కలిసి పలు శుభకార్యాలకు ఆహ్వానించారు. అదేవిదంగా పలు సంక్షేమ సంఘాల నాయకులు కాలనీలలో చేపట్టవలసిన అభివృాఎద్ధి పనులపై వినతి పత్రాలు అందజేశారు.

# సమస్యల వలయంలో యాచారం బస్టాండ్

**సిపిఎం పార్టీ యాచారం మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహ. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పెరుమండ్ల అంజయ్య**



యాచారం మేజర్ న్యూస్ ( మార్చి 01): యాచారం బస్టాండ్ లో ప్రయాణికుల సమస్యలపై సిపిఎం పార్టీ బృాఎందం. మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అంజయ్య సందర్శించారు. శుక్రవారం అనంతరం.... నేతలు మాట్లాడుతూ బస్టాండ్ లో ఉన్న ప్రయాణికులను వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. త్రాగునీరు .మరుగుదొడ్ల .సౌకర్యం మరియు కరెంటు. సదుపాయాలు లేక మహిళలు. విద్యార్థులు. దుమ్ము. ధూళితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సిసి రోడ్లు వెంటనే నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాత్రవ్రుట సెక్యూరిటీ గార్డు వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. ఆర్టీసీ డిపో యజమాన్యం వెంటనే యాచారం మండల కేంద్రంలో ఉన్న బస్టాండ్ లో మౌలిక సదుపాయాలను వెంటనే చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గం నాయకులు పెండ్యాల బ్రహ్మయ్య, సభావట్ చందు నాయక్, ఆలంపల్లి జంగయ్య. తదితరులు పాల్గొన్నారు.

## చేపట్టిన పనులు ప్రజా అవసరాలను గుర్తించి త్వరగా పూర్తి చేయాలి : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఎస్.ఆర్.డి.పీ.పనుల్లో బాగంగా ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలో బైరామల్ గూడ నందు లూప్ ఆకారంలో నిర్మిస్తున్న స్కై ఫ్లై ఓవర్ పనులు దాదావు పూర్తి కావడం జరిగింది. దానిలో బాగంగా ఈ రోజు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తన కార్యాలయంలో పలువురు అధికారులచే సమావేశం ఎర్పాటు చేశారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.బి.నగర్ నుంచి చంపాపేట వరకు వెళ్లే ఫ్లై ఓవర్ పనులు ఇంకా పూర్తి కాలేదు.ప్రజలకు తీవ్రమైన రద్దీ ఎర్పడి అసౌకర్యం కలుగుతుంది అని తెలిపారు.కావున వెంటనే అట్టి ఫ్లై ఓవర్ పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఇప్పటికే చాలా ఆలస్యం అయింది.మళ్ళీ పార్లమెంట్ ఎన్నికల కోడ్ వస్తే పనుల్లో వేగవంతం తగ్గుతుంది కావున ఇట్టి ఫ్లై ఓవర్ త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకొనిరావలని తెలిపారు. కార్య క్రమం లోఎస్.ఈ.రవీందర్ రెడ్డి,ఈ.ఈ.రోహిణి,డీ.ఈ.కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతలో రాజీ పడకుండా వ్యాపారం చేసి ప్రజల మన్ననలను పొందాలి

### ఎమ్మెల్యే కేపీ వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ :నూతనంగా ఫుడ్ కోర్టులో వ్యాపారం చేసేవారు నాణ్యతలో రాజీ పడకుండా వ్యాపారం చేసి ప్రజల మన్ననలను పొందాలని, అలాగే నిరుద్యోగులు స్వయం ఉపాధిని కల్పించుకొని నలుగురికి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా అడుగులు వేయాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ లాస్ట్ బస్ స్టాప్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రామ్ రెడ్డి ఫుడ్ కోర్ట్ ని ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథిగా విచ్చేసి స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన, రుచికరమైన వంటలతో వినియోగదారుల మన్ననలు పొందాలని,



వ్యాపారం అభివృాఎద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రామ్ రెడ్డి, 126 డివిజన్ అధ్యక్షుడు రుద్రఅశోక్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కృాఎష్ణ గౌడ్, రషీద్ బేగ్, కమలాకర్, నవాబ్, సింగారం మల్లేష్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల ఇళ్ల స్థలాల పంపిణీని అడ్డుకోవడం బాధాకరం


**సహకార శాఖ డైరెక్టర్ శ్రీనివాసరావును కలిసిన తెలంగాణ పెన్షనర్ల సంఘం నేతలు**

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :గత మూడు దశాబ్దాలకు పైగా పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల ఇళ్ల స్థలాల పంపిణీ సమస్య కొలిక్కి వస్తున్న తరుణంలో కొంత మంది అడ్డుకునే ప్రయత్నాలు చేయడం బాధాకరమని బీటీఎన్జీఓ హౌసింగ్ సొసైటీ, తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. సొసైటీ కార్యకలాపాలను అడ్డుకునే కుట్రలు మానుకుని ఉద్యోగులు, పెన్షనర్ల సొంతింటి కల నెరవేరెందుకు సహకరించాలని కోరారు. ఈ మేరకు బీటీఎన్జీఓ గచ్చిబౌలి మాక్స్ హౌసింగ్ సొసైటీ సభ్యుడు అబ్దుల్ సాదిక్, తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకం కొమరెల్లి తదితరుల ఆధ్వర్యంలో ప్రతినిధి బృాఎందం సహకార శాఖ డైరెక్టర్ శ్రీనివాసరావును కలిసి ఇళ్ల స్థలాల పంపిణీ ప్రక్రియకు సహకరించాలని వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ .... రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు సుముఖంగా ఉందని చెప్పారు. 33 ఏళ్ల క్రితం నాటి కాంగ్రెస్ ప్రభుత్వం శేరిలింగంపల్లి మండలం గోపన్ పల్లిలో సర్వే నంబర్లు 36, 37 లలో ఇళ్ల స్థలాలను కేటాయించినప్పటికి పరస్పర ఆరోపణలతో సమస్యను జటిలం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు.

## ప్రథమ చికిత్స చేయాల్సింది పోయి

# ఎంబీబీఎస్ స్థాయిలో ఆర్ఎంపీల వైద్యం

- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆర్ఎంపీలు
- టెస్టుల పేరిట అందిన కాడికి దండుకుంటున్నట్లు ఆరోపణలు
- ఇష్టారాజ్యంగా మెడికల్ షాపులు ఏర్పాటు
- కోట్ల రూపాయలకు ఎదిగిన ఆర్ఎంపీలు : తాళ్లపల్లి రమేష్ గుప్త



మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 1) :మండలంలో సుమారు పదుల సంఖ్యలో ఒక్కో గ్రామంలో రెండు నుంచి మూడు మందికి పైగా ఆర్ఎంపీలు ఉన్నారు. వీరంతా ఏదైనా జరిగినప్పుడు ప్రాథమిక చికిత్స మాత్రమే చేయాలి. జ్వరం వస్తే పారాసిటమాల్ ఇవ్వాలి. ప్రథమ చికిత్స కేంద్రానికి ఎలాంటి పేరు పెట్టుకోకూడదు. అతని పేరు కూడా డాక్టరుగా రాసుకోకూడదు. దీంతో పాటు కట్లు కట్టడం, సెలైన్లు ఎక్కించడం, ఇంజక్షన్లు వేయడం చేయకూడదు. గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు ట్రీట్‌మెంటు ఇవ్వకూడదు. చికిత్సకు సంబంధించి షుగరు, రక్తపరీక్షలతో పాటు స్కానింగ్ తీసుకోవాలని ఎలాంటి సిఫారసు చేయకూడదు. అయితే ఇవన్నీ మరిచిన ఆర్ఎంపీలు ఇంజక్షన్లే కాదు.. ఏకంగా శస్త్ర చికిత్సలే చేస్తున్నారు.

**ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆర్ఎంపీలు :**

ప్రజల ప్రాణాలతో ఆర్ఎంపీలు చెలగాటమాడుతున్నారు. శామీర్ పేట మండలంలోని మజీద్ పూర్ గ్రామానికి చెందిన మహేష్ అనే వ్యక్తి డాక్టర్ పేరుతో మేడ్చల్ మండలంలోని అక్బర్జ పేట గ్రామంలో క్లినిక్‌తో పాటు మెడికల్ షాపు ఏర్పాటు చేసి తనే వైద్యం చేయడంతో పాటు మెడికల్ షాపులో మందులు సైతం తనే ఇస్తున్నారని దీనివల్ల ఒక్కోసారి ప్రాణానికి ఏ ఆపాయం వస్తుందోనని పలువురు ఆరోపిస్తున్నారు. రాజబొల్లారం తండా మాజీ సర్పంచ్ మంగ్యా నాయక్ తన ఆరోగ్యం బాలేదని ఆర్ఎంపీ మహేష్ వద్దకు వెళితే తాను ఇంజక్షన్ ఇవ్వడంతో నిమిషాల వ్యవధిలోనే బీపీ సుమారు 120 నుంచి 150 వరకు పెరగడంతో మంగ్యా నాయక్ మరో డాక్టర్ వద్దకు వెళ్లడంతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డానని ఈ సంఘటనతో పాటు రాజబొల్లారం తండాలో ఇలాంటివి మూడు, నాలుగు సమస్యలు జరిగాయని సదరు మాజీ సర్పంచ్ పేర్కొన్నాడు. దీంతోపాటు మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో రాజు అనే ఆర్ఎంపీ వద్దకు పూడూరు గ్రామానికి చెందిన ఓ యువకుడు తన చేతి వేలికి గాయమైందని వెళితే సదరు ఆర్ఎంపీ రాజు సదరు వ్యక్తికి నీ చేతి వేలు తీసివేయాలని చెప్పడంతో కంగుతిన్న యువకుడు అవసరం లేదు ఇప్పుడు మట్టుకు టాబ్లెట్లు ఇవ్వండి తర్వాత చూసుకుందామని చెప్పి వెళ్ళిపోయాడు. అదే పూడూరు గ్రామానికి చెందిన ఒక యువకుడు ఎండాకాలంలో నీళ్ల ట్యాంకర్ సహాయంతో నీళ్లు పడుతుండగా చేతికి గాయం అవ్వడంతో సదరు ఆర్ఎంపీ రాజు వద్దకు వెళ్లి చూయించుకోగా తన వేలినే తీసివేశాడు. ఇలా చెప్పుకుంటూ పోతే మేడ్చల్ మండలంలో అనేక సంఘటనలు ఉన్నాయి.

**టెస్టుల పేరిట అందిన కాడికి దండుకుంటున్నట్లు ఆరోపణలు :**

జ్వరం వచ్చిందని హాస్పిటలకు వెళితే వేల రూపాయల అవుతాయని భయంతో గ్రామాలలో ఉండే ఆర్ఎంపీల వద్దకు వెళుతున్నారు. ఇదే అదునుగా భావించి టెస్టుల పేరుతో ల్యాబ్ ల వద్దకు, స్కానింగ్లో పేరుతో స్కానింగ్ సెంటర్లకు పలానా డాక్టర్ పంపాడంటు రిఫర్ చేసి ల్యాబ్ సెంటర్లో వద్ద స్కానింగ్ సెంటర్ ల వద్ద కమిషన్ల సైతం దండిగా దండుకుంటున్నారు.

**ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి : డిప్యూటీ డిఎంహెచ్ఓ**

ఆర్ఎంపీలు తమ వద్ద చికిత్స కోసం వచ్చే వారికి కేవలం చికిత్స మాత్రమే చేయాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ ఆర్టీఐ యాక్ట్ ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆర్ఎంపీ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ లో తమ పరిధిలోకి రావని పేర్కొన్నారు. ఆర్ఎంపీలు మెడిసిన్లు, ఇంజక్షన్లు అమ్మకాలు చేయరాదని తెలిపారు.

**కోట్ల రూపాయలకు ఎదిగిన ఆర్ఎంపీలు**

**: తాళ్లపల్లి రమేష్ గుప్త**



మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఆర్ఎంపీ సెంటర్లను ఏర్పాటు చేసి కనీసం అవగాహన లేని వ్యక్తులు డాక్టర్లుగా చెప్పుకుంటూ తమ వద్దకు చికిత్స కోసం వచ్చిన వారి వద్ద నుంచి అడ్డగోలుగా డబ్బులు వసూలు చేస్తూ ఆర్ఎంపీలు కోట్ల రూపాయలకు ఎదిగారు. వీరిపై జిల్లా వైద్యశాఖ అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకోకుంటే సదరు ఆర్ఎంపీలపై రాష్ట్ర వైద్యశాఖ అధికారులకు లిఖితపూర్వకంగా వారు ఫిర్యాదు చేస్తానని రాష్ట్ర వినియోగదారుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గుప్త తెలిపారు.

## పరిగి మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌గా బొంబాయి నాగేశ్వర్



పరిగి మేజర్ న్యూస్ (మార్చి 01)ః పరిగి మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ గా 6వ వార్డు కు కౌన్సిలర్ బొంబాయ్ నాగేశ్వర్ ను మున్సిపల్ ఛైర్మెన్ ముకుంద అశోక్, ఆ పార్టీ కౌన్సిలర్లు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మున్సిపల్ ఛైర్మెన్ ముకుంద అశోక్, కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.



నాగేశ్వర్‌ను సన్మానిస్తున్న మున్సిపల్ ఛైర్మెన్ ముకుంద అశోక్.

## బాధితుడికి ఆర్థిక సహాయం అందించిన మున్సిపల్ ఛైర్మన్



ఇనాయత్‌ఖాన్‌కు ఆర్థిక సహాయం అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 1): కొడంగల్ పట్టణంలోని శాంతినగర్ కాలనీ లో ఇటీవలే షార్ట్ సర్క్యూట్‌తో దాదాపు రూ.3 లక్షలు నష్టపోయిన బాధితుడు ఇనాయత్ ఖాన్‌కు మున్సిపల్ ఛైర్మన్ ఆర్.జగదీశ్వర్‌రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. శుక్రవారం మున్సిపల్ ఛైర్మన్ అందించిన రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ దాము, తలారి శేఖర్, పట్టణ మైనారిటీ అధ్యక్షుడు సయ్యద్ హమీద్, సిరాజుద్దీన్, కలీం తదితరులు అందించారు.

## డబ్బు దగ్గరుంటే తరిగిపోతుంది....

# బ్యాంకులో ఉంటే పెరుగుతుంది

- తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ నరేందర్



బ్యాంకు సేవలను ఉపయోగించుకోవాలని విద్యార్థులకు సూచిస్తున్న బ్యాంకు మేనేజర్ నరేందర్.

కోట్‌పల్లి,మేజర్‌న్యూస్(మార్చి01):మన వద్ద డబ్బులు ఉంటే తరిగిపోతాయని అదే బ్యాంకులు వేసుకుంటే రెట్టింపు అవుతుందని విద్యార్థి దశ నుండే బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని బార్వాద్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ నరేందర్ అన్నారు. శుక్రవారం బార్వాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థి దశ నుండే బ్యాంకు లావాదేవీల పట్ల పూర్తిగా అవగాహన కలిగి ఉండి ప్రజలు, ప్రతి ఒక్కరూ బ్యాంకులో ఖాతాను ప్రారంభించాలని, ప్రతి ఒక్కరూ పొదుపును పాటించి దేశ ప్రగతికి, వ్యక్తిగత జీవితాలకు దోహదపడేలా ఆర్థిక క్రమశిక్షణను అలవర్చుకోవాలని, విద్యార్థులు చిన్ననాటి నుండే డబ్బులు పోగు చేయడం అలవాటు చేసుకున్నట్లయితే భవిష్యత్తుకు బంగారు బాట వేసుకున్నట్లేనని అన్నారు. డబ్బులు తన దగ్గర ఉంటే తరిగిపోతాయని అదే బ్యాంకులలో ఉంటే పెరుగుతాయని దేశాభివృద్ధికి తోడ్పడుతుందని, వ్యక్తిగత ప్రయోజనాలు చేకూరుతాయని, విద్యార్థులు ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతాలను ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వెంకటరత్నం, సీనియర్ ఉపాధ్యాయులు వేణుగోపాల్, రామచంద్రయ్య, అనిత ,రాజశేఖర్, విజయ, బ్యాంక్ అధికారులు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి కాంగ్రెస్ ప్రభుత్వం

# ఎల్లప్పుడు అండగా ఉంటుంది

- ఉచిత 200 యూనిట్ విద్యుత్, 500కు గ్యాస్ సిలిండర్



శామీర్ పేట, మేజర్ న్యూస్ (మార్చ్, 01) : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన పేదలకు ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లి వారికి అవగాహన కల్పిస్తూ.. తెలంగాణ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న ఉచిత పథకాలు గురించి వివరంగా వివరించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మరో రెండు గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 లకే గ్యాస్ సిలిండర్ పథకాలను ప్రారంభించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు. ఈ సందర్భంగా తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్‌లో గృహజ్యోతి ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యుత్ లైన్ మేన్ బాసుపల్లి మాధవ రెడ్డి, దేవరయాంజాల్ మాజీ ఎంపీటీసీ భీమిడి జైపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఇడంబోయిన శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ తిరుపతి శంకర్ గౌడ్, మాజీ రామాలయం ఛైర్మన్ పెండం లక్ష్మి నారాయణ, నాయకులు బక్కోల నర్సింగ్, కొండ నగేష్ గౌడ్, మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తూంకుంట జగదీశ్ గౌడ్, యూత్ నాయకులు తాటికొండ నవీన్, పిన్నింటి రోహిత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## జయజయహే తెలంగాణ గేయాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించడం సంతోషకరం

- నవాబు రాచిరెడ్డి



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (మార్చి 01)ః లోక కవి డా. అందె శ్రీ రచించిన జయజయహే తెలంగాణ జననీ జయ కేతనం గేయాన్ని రాష్ట్ర గీతంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించడం పట్ల జర్నలిస్ట్, తెలంగాణ ఉద్యమకారుడు నవాబు రాచిరెడ్డి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ... రాష్ట్ర సాధన సమయంలో పాఠశాల,కళాశాలల విద్యార్థుల్లో తెలంగాణ భావజాలాన్ని రేకెత్తించి వారిని ఉద్యమం వైపు మళ్ళించుటకై జిల్లా వ్యాప్తంగానే కాకుండా, వివిధ జిల్లాల్లో టీఆర్ఎస్ పటిష్టతకై ఇంఛార్జిగా పనిచేసిన పలు ప్రాంతాలలో ఈ గేయాన్ని తాను స్వయంగా పాడి విద్యార్థులను చైతన్యపరిచే వాడినని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్రాన్ని కేంద్ర హోం మంత్రి చిదంబరం ప్రకటించిన అనంతరం, తరువాత రాష్ట ప్రకటనను తిరిగి వాపసు తీసుకున్న సందర్భంలో ఉవ్వెత్తున సబ్బండ వర్గాలతో కూడిన జేఏసీ నిర్వహించిన నిరవధిక దీక్షల్లో ప్రధాన పాత్రను పోషించిన తాను మునుముందుగా ఈ గేయాన్ని అలపించేవాడినని ఆయన అన్నారు. రాష్ట్ర సాధనలో విద్యార్థులను, మేధావులను, ఉద్యోగ నిరుద్యోగ వర్గాలను కదం వైపు కదిలించుటకు తోడ్పడిన ఈ గేయాన్ని పదేళ్ళ తరువాత నైనా ప్రభుత్వం గుర్తించి రాష్ట్ర గీతంగా ప్రకటించడం ఆనందాన్ని కలిగించిందని తెలంగాణ ఉద్యమకారుడైన నవాబు రాచిరెడ్డి వివరించారు. రాష్ట్ర సాధన సందర్భంలో ఒకానొక సమయంలో అప్పట్లో సెక్రటేరియట్ ముట్టడి సమయంలో ఉద్యమకారులమైన తమరితో పాటు అందెశ్రీని కూడా ఇందిరా పార్క్ వద్ద అప్పటి ప్రభుత్వం అరెస్ట్ చేసిందని రాచిరెడ్డి తెలిపారు. సహజ కవి అందెశ్రీ తో సాహితీ పరంగా తనకున్న అనుబంధాన్ని రాచిరెడ్డి వివరిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ గేయాన్ని రాష్ట్ర గీతంగా తీసుకున్న నిర్ణయం మేధావులంతా హర్శిస్తున్నట్లు తెలిపారు.

## వక్ఫ్ బోర్డు ఆస్తులను పరిరక్షించాలి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (మార్చి 01) : ఆమనగల్లు పట్టణంలో వక్ఫ్ బోర్డు ఆస్తులను పరిరక్షించాలని స్థానిక జామ మస్జిద్ కమిటీ సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఈ మేరకు జామ మజీద్ కమిటీ అధ్యక్షులు ఎండి మాసూమ్ ఆధ్వర్యంలో ముస్లిం, మైనార్టీలు తాసిల్దార్, ఎస్.ఐ , మున్సిపల్ కమిషనర్లకు వినతి పత్రాలు అందజేశారు. ఆమనగల్లు పట్టణంలోని సర్వేనెంబర్ 01 లో కోట్ల రూపాయల విలువచేసే రెండెకరాల వక్ఫ్‌బోర్డు భూమి ఉందని వినతిపత్రంలో పేర్కొన్నారు. అట్టి భూమిని పట్టణానికి చెందిన కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్నారని తెలిపారు. గతంలో కూడా ఇట్టి భూమిని అన్యాక్రాంతం చేయగా అప్పట్లో అధికారులకు ఫిర్యాదు చేయడంతో అక్రమ నిర్మాణాలను తొలగించడం జరిగిందని వినతి పత్రంలో గుర్తు చేశారు. వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణకు ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని మాసూమ్ కోరారు. వక్ఫ్ బోర్డు ఆస్తులు పరిరక్షణ ,అక్రమ నిర్మాణాల తొలగింపుకు అవసరమైతే మజీద్ కమిటీలు, ముస్లిం మైనార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ విషయమై వక్ఫ్ బోర్డు చైర్మన్‌కు కూడ ఫిర్యాదు చేసినట్లు మాసూమ్ తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఆయా మజీద్ ల అధ్యక్షులు గౌస్ మైనుద్దీన్, ఖాదర్ ఖాద్రి, ఎం ఏ ఖలీల్. నూరుద్దీన్ చోటే బైగ్ చాంద్ పాషా రజాక్ అబ్దుల్ జబ్బార్, నయుం జలాల్, అలీమ్, చాంద్, మజీద్, ఖురేషి, జహంగీర్, జానీ, పాషా, అమీర్, పాషా, మూస, ఆక్రం, ఇస్మాయిల్, అహ్మద్, అజహర్, రావూఫ్, గౌస్ తదితరులు ఉన్నారు.

## విజయ్‌కుమార్ దంపతులకు కాంగ్రెస్ నేతల ఆశీస్సులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 01): మాడ్గుల మండలం జర్పులతాండలో శుక్రవారం మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్, జర్పులతాండ తాజా మాజీ సర్పంచ్ హీరాదేవి దంపతుల కుమారుడు, బిఆర్‌ఎస్ ఎస్టీసెల్ మండల అధ్యక్షులు జర్పుల విజయ్‌కుమార్ నాయక్, నవ్యల రిసెప్షన్ కార్యక్రమానికి మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ కమిటి కార్యదర్శి, ఆర్కపల్లి తాజా మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, కాంగ్రెస్ కిసాన్‌సెల్ మండల అధ్యక్షులు దండు శేఖర్‌గౌడ్, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి జైపాల్‌నాయక్, మాజీ సర్పంచ్ హీరాదేవి జైపాల్‌నాయక్ దంపతులతో కలిసి నూతన వధూవరులు విజయ్‌కుమార్‌నాయక్, నవ్య దంపతులను ఆశీర్వదించి అభినందించారు. ఈ కార్యక్రమంలో లంబాడహక్కుల పోరాటసమితి జాతీయ ఉపాధ్యక్షులు నేనావత్ బాలునాయక్, నేనావత్ హరిలాల్‌నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నేనావత్ రాజునాయక్, ఆర్కపల్లి తాజా మాజీ వార్డుసభ్యులు సిరుసవాడ సతీష్‌ప్రజాపతి, తెలంగాణ కుమ్మరసంఘం నాయకులు సిరుసవాడ యాదగిరిప్రజాపతి, సిరుసవాడ చంద్రశేఖర్ ప్రజాపతి, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు ఏర్పుల తిరుపతయ్య, ఏర్పుల బిక్కయ్య, గుండాల జంగయ్య, దండు తిరుపతయ్యగౌడ్, మేరావత్ రమేష్‌నాయక్, దండు మహేష్‌గౌడ్, బిఆర్‌ఎస్ నాయకులు దస్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో నైపుణ్యాలు, విజ్ఞానం వెలికితీయాలి

- జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎం.వి భూపాల్‌రెడ్డి
- 29 వసంతాలు పూర్తి చేసుకున్న నోబుల్ హైస్కూల్
- ఘనంగా పాఠశాల 30వ వార్షికోత్సవ వేడుకలు
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా అడిషనల్ కలెక్టర్, హైకోర్టు న్యాయవాది, ఎంఈవో
- ఆకట్టుకున్న ప్రముఖుల ప్రసంగాలు, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు











కందుకూరు, మేజర్ న్యూస్( మార్చి 01): గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రామాణికమైన విద్యను అందించాలనే ధృఢసంకల్పంతో గత 29 సంవత్సరాల క్రితం తక్కువ మంది విద్యార్థులతో సుశిక్షితులైన ఉపాధ్యాయులతో నాణ్యమైనా విద్యను అందింస్తూ... వేల మంది విద్యార్థులను తీర్చిదిద్ది కందుకూరు మండల కేంద్రంలో నెలకొల్పిన నోబుల్ హైస్కూల్ 29 సంవత్సరాలనుండి వందలాది మంది విద్యార్థులతో నేడు ఉత్తమ విద్యాలయంగా బాసిల్లుతున్నది. 29 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం కందుకూరు మండల కేంద్రం టంకరీరామ్‌రెడ్డి పంక్షన్ హాల్లో 30 వార్షికోత్సవ కార్యక్రమం నోబుల్ గ్రూఫ్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రిన్సిపల్ బైరు కొండల్‌రెడ్డి అధ్యక్షతన కార్యక్రమం ప్రముఖుల ప్రసంగాలు, విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలతో అదిరిపోయింది. ముఖ్య అతిథులుగా పాల్గొన్న రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎం.వి భూపాల్‌రెడ్డి, మండల విద్యాధికారి కె.మనోహర్‌లు మాట్లాడుతూ... లాభార్జన ధ్యేయంగా కాకుండా, విలువలతో కూడిన విద్యను అందించాలని, విద్యావకాశాలు అందించే విధంగా ప్రైవేట్ పాఠశాలలు ఉండాలన్నారు. నాణ్యమైన విద్యను అందిస్తూ, అన్ని రకాల వసతులు కల్పించాలని సూచించారు. విద్యార్థులలో మానసిక ఒత్తిడి లేకుండా ఆటపాటలతో సమాజిక విలువైనా చదువు నేర్పించాలని తెలిపారు. ర్యాంకు కోసం వెంపర్లాడకుండా విద్యార్థికి అర్థం చేసుకుని, ఆలోచన విధంగా ఉండాలన్నారు. విద్యార్థులలో నైపుణ్యం, విజ్ఞానం వెలికితీయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. 29 సంవత్సరాలు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు శ్రమిస్తే వేలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దడం గర్వించ దగ్గ విషయమని అభినందించారు. తల్లిదండ్రులు పిల్లలపై ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా చదవడానికి అవకాశం కల్పించాలన్నారు. భవిష్యత్ మరింత అభివృద్దిని సాధిస్తూ ఉత్తమ పలితాలను సాధించాలని సూచించారు.

★★ తెలంగాణ హైకోర్టు సీనియర్ న్యాయవాది వెంకటా చారీ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తమ పిల్లలకు స్వేచ్ఛ కలిగించాలి. బోనులో బంధించిన పక్షిలాగా విద్యార్థులను నిర్భంధించి విద్యను అందించడం సరికాదన్నారు. ఒకప్పటి ఆటలు లేవు, ప్రకృతితో సంబంధం లేకుండా విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నారన్నారు. జ్ఞానం అంటే మనమంత తెలుసుకునేవి రెండు గుర్తించుకోవాలని అందులో ఒకటి ప్రకృతి, రెండవది సమాజమని తెలిపారు. ప్రకృతి సూత్రాలను, సమాజ సూత్రాలను విద్యార్థులకు నేర్పించాలని తెలిపారు. విద్యార్థులను నాలుగు గోడల మధ్య నిర్బందించి విద్యను బోధించకుండా, విద్యార్థుల మాసికతను అర్థం చేసుకుని పాఠాలను బోధించాలని అన్నారు. పాఠ్యపుస్తకాలే కాకుండా , పాఠ్యాంశేతర విషయాలను బోధించాలని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ర్యాంకులతో పోటి పడకుండా , వారు ఎంతవరకు జ్ఞానవంతలయ్యారో తెలుసుకోవలన్నారు. ఉత్తమ విద్యార్థులను తీర్చి దిద్దుతూ భవిష్యత్‌లో ఉత్తమ విద్యాలయంగా అభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ అడ్వైజర్ నోబుల్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ బైరు జగన్‌మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు సంపత్‌రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 5యేండ్లలోపు చిన్నారులందరికి పోలియో చుక్కలు వేయాలి

**- మాడ్గుల పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ మోహన్**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 01): చిన్నారులు అంగవైకల్యం బారినపడకుండ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 3న పల్స్‌పోలీయో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మాడ్గుల మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ మోహన్ తెలిపారు. అప్పుడే పుట్టిన శుశువు మొదలుకొని 5యేండ్లలోపు చిన్నారులందరికి విధిగా రెండేసి పల్స్‌పోలీయో చుక్కలు వేయించేలా వైద్య సిబ్బంది, తల్లిదండ్రులతో పాటు ప్రతి ఒక్కరు కృషిచేయాలని ఆయన కోరారు. మాడ్గుల పిహెచ్‌సిలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం వ్యాక్సినేటర్లయిన వివిధ గ్రామాల ఆశాకార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, పిహెచ్‌సి వైద్య సిబ్బందికి పల్స్‌పోలియో విజయవంతంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలవ్యాప్తంగా 2250మంది 5యేండ్లలోపు చిన్నారులున్నట్లు గుర్తించడం జరిగిందని తెలిపారు. వీరితో పాటు హైరిస్క్ ప్రాంతాలు, ఇటుక బట్టీలు,పౌల్ట్రీఫారాలు, సంజారజాతులకు చెందిన చిన్నారులను గుర్తించి వారికి పోలీయో చుక్కలు వేసేలా మొబైల్ వాహనాన్ని ఏర్పాటుచేయడం జరిగిందని ఆయన తెలిపారు. వైద్య సిబ్బంది, ఆశాలు, అంగన్‌వాడీల ఆధ్వర్యంలో ఈనెల 3న నిర్వహించే పోలీయో చుక్కల పంపిణీని విజయవంతం చేసేలా ప్రజాప్రతినిధులు, విద్యావంతులు, యువజన సంఘాలు ప్రజలకు అవగాహన కల్పించాలని డాక్టర్ మోహన్ కోరారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నిషియన్ మనోహర్‌రెడ్డి, వైద్య సిబ్బంది, వివిధ గ్రామాల ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## జిల్లాలో సిసి రోడ్ల నిర్మాణా పనులను

# మార్చి 15వరకు పూర్తి చేయాలి

**● టెలికాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి వెల్లడి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (మార్చి01)ఃజిల్లాలో మంజురైన సీసీ రోడ్లకు సంబంధించి నిర్మాణా పనులను పెండింగ్ ఉంచకుండా మార్చి 15 వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం ఆయన టెలి కాన్ఫరెన్సు ద్వారా అధికారులకు సిసి రోడ్ల నిర్మాణ పనులను ప్రతి రోజు టార్గెట్ పెట్టుకొని నాణ్యత తో పూర్తి చేసి పురోగతిలోకి తీసుకురావాలని ఆదేశించారు. జిల్లాలో మంజూరు అయిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేస్తూ మార్చి 15 లోపు పూర్తిచేయాలని అన్నారు.జిల్లాలో సిసి రోడ్లకు మంజూరైన నిధులతో అంచనాలను రూపొందించుకుంటూ సి సి రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి మార్చి 15 వరకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయలని ఆదేశించారు. లేబర్ ను సమీకరించి పనులు పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజు చేయాల్సిన పనుల కంటే ఎక్కువ మిషన్లు పెట్టి మీ కున్న లక్ష్యాలను పూర్తి చేసి పనులు ప్రోగ్రెస్ లోకి తీసుకురావాలన్నారు.ఈ సందర్భంగా మండలాల వారిగా సి సి రోడ్ల నిర్మాణ పనుల పురోగతికి సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఉపాధిహామీ పథక పనులలో భాగంగా ఎఫ్ టి ఓ జనరేట్ చేస్తూ గ్రామాలలో లేబర్ సమావేశాలు నిర్వహించి లేబర్ ను మోబి లైజే చేయాలని,గ్రామస్తులకు ఉపయోగ పడే పనులు చేయించాలని ఆదేశించారు.ఈ టెలి కాన్ఫరెన్సులో పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు ఉమేష్, శ్రీరాములు,డిఇలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి



**● డిసిపి ఉషా విశ్వనాథ్**

**● ఇబ్రహీంపట్నం ఘట్‌కేసర్ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో రాచకొండ భద్రతా మండలి వారి ఆకృతి కార్యక్రమం ద్వారా ప్రారంభమైన మూడవ బ్యాచ్ ఉచిత టైలరింగ్ ట్రైనింగ్ కోర్స్**

**● రాచకొండ పోలీస్ కమిషనరేట్ సహకారంతో పలు మహిళా సంక్షేమ కార్యక్రమాలు**

ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 01): అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు-2024 సందర్భంగా, మహిళా ఫోరం-షీరా కార్యక్రమాలలో భాగంగా, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్, రాచకొండ కమిషనరేట్-ఆకృతి (టైలరింగ్ ట్రైనింగ్ కోర్స్) సహకారంతో 3వ బ్యాచ్‌ను షీ టీమ్స్ రాచకొండ డీసీపీ ఉషా విశ్వనాథ్ ప్రారంభించారు. ఈ కోర్సులో ప్రిన్సిపాల్ గుర్తించిన 25 మంది విద్యార్థుల బ్యాచ్ శిక్షణ పొందుతారు. మార్చి ఒకటవ తేదీన ఘట్‌కేసర్ లో మహిళలకు సాధికారత, ఆర్థిక స్వావలంబన అందించడంలో భాగంగా ఆర్‌కెఎస్‌సి "షీ ఎరా" ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రాం కింద కుట్టు మిషన్లు మరియు శిక్షకులను ఎంపిక చేసి అందించారు మరియు శుక్రవారం టిఎస్‌డబ్ల్యుఆర్ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం ఘట్‌కేసర్‌లో మహిళల భద్రత మరియు సైబర్‌క్రైమ్ అవగాహనపై వర్క్‌షాప్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాచకొండ షీ టీమ్స్ డీసీపీ శ్రీమతి ఉషా విశ్వనాథ్ ప్రసంగిస్తూ సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తన ప్రసంగంలో, షీ టీమ్స్ డీసీపీ ఉషా విశ్వనాథ్ యువతకు వివిధ సైబర్-దాడుల నుండి తమను తాము రక్షించుకోవడానికి వారికి సహాయపడేలా అనేక ఉపయోగకరమైన సూచనలను అందించారు. విద్యార్థులు మరియు వారి కెరీర్‌పై దృష్టి పెట్టాలని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థులకు చక్కటి భవిష్యత్ కెరీర్ కోసం అవసరమైన సహకారం అందిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ప్రిన్సిపల్ డాక్టర్ రాధిక, రాచకొండ భద్రతా మండలి చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు మరియు వివిధ కార్యక్రమాల ద్వారా సహకరిస్తున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థులకు స్వయం ఉపాధి అవకాశాలు లభించేలా తోడ్పాటు అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఫోరమ్ కోఆర్డినేటర్లు శ్రీమతి అర్చన మన్నె, శ్రీమతి నందిత, ఆర్‌కెఎస్‌సి చీఫ్ కోఆర్డినేటర్ శ్రీమతి సావిత్రి, ఫోరం సభ్యులు రజని, రాధిక, స్వర్ణ, నిఖత్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియోకి అంతా సిద్ధం

**● కమ్యూనిటీ హెల్త్ అధికారి చంద్రప్రకాష్**



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 01)ఃఈనెల 3న జరిగే పాల్స్ పోలియో కి అంత సిద్ధం చేసినట్లు కమ్యూనికేషన్ అధికారి చంద్రప్రకాష్ అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని పిహెచ్‌సిలో ఆయన మాట్లాడుతూ... కుల్కచర్ల,చౌడపూర్ మండలాల్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. కుల్కచర్ల, చౌడాపూర్ రెండు మండలాల్లో కలిపి 0-5 యేళ్ళలోపు చిన్నారులు 5001 మంది ఉన్నట్టు వెల్లడించారు. వీరికొరకు 360 వాయిల్స్, 7200 డోస్‌లు, 60 వాక్సిన్ కారియర్స్ 240 ఐస్ పాక్స్ అందుబాటులో ఉన్నాయి. చిన్నారుల కోసం రెండు మండలాల పరిధిలో 55 పోలియో కేంద్రాల ద్వారా 110 టీమ్స్ 220 మంది సిబ్బందిని 5 మంది రూట్ సూపర్వైజర్స్ ను నియమించినట్లు తెలిపారు. వీటితో పాటు ఒక మొబైల్ టీమ్ ను ఏర్పాటు చేయడం జరిగింది. 15 హై రిస్క్ ప్రాంతాలను కవర్ చేస్తూ అంటే ఇటుక బట్టీలు వాహనాలు వెళ్లలేని ప్రదేశాలలోని తండాల్లోని పిల్లలకు ఈ మొబైల్ టీమ్ ద్వారా పోలియో చుక్కలు వేయడం జరుగుతుంది.ఇవే కాకుండా ఒక ట్రాన్సిట్ పాయింట్ ను ఏర్పాటు చేసి, బస్టాండ్ ప్రాంతంలో కూడా సిబ్బందిని ఏర్పాటు చేసి బస్ లోని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించడం జరుగుతుంది. మరుసటి రెండు రోజులు 4,5 వ తేదీన ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేసుకోని పిల్లలకు చుక్కలు వేయడం జరుగుతుంది. కావున పిల్లల తల్లిదండ్రులు, యువజన సంఘాల ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు,రాజకీయ నాయకులు ఈ పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయడం కోసం వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి సహకరించాలని కోరారు.

# మట్టిలో మాణిక్యం...

**● ఒకేసారి నాలుగు ఉద్యోగాలకు ఎంపికైన గిరిజన యువకుడు**



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 01)ః కుల్కచర్ల మండల పరిధిలోని టేకులతాండాకు చెందిన విస్లావత్ భరత్ కుమార్ ఒక నిరుపేద కుటుంబంలో పుట్టి తెలంగాణ రాష్ట్రం గురుకుల ఉపాధ్యాయ నియామకం పరీక్షలో సత్తా చాటారు. బయోసైన్స్ రాష్ట్ర స్థాయిలో 71 ర్యాంకుతో ఉద్యోగానికి ఎంపిక కాగా, టీజీటీలో జనరల్ సైన్స్, టిజిటి బయోలాజికల్ సైన్స్, మొన్న విడుదలైన జేఎల్ ఫలితాల్లో జియాలజిలో ఎంపికయ్యారు. దీనితో భరత్ కుమార్‌కు మండల వ్యాప్తంగా ప్రశంసలు వెలువత్తాయి.

## రైతులు తాము పండించిన పంటలను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి

**● జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్**



పంట పొలాలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్.

**కుల్కచర్ల రూరల్,మేజర్‌న్యూస్(మార్చి01)ః** రైతులు తమ పండించిన వ్యవసాయ పంటలను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల పరిధిలోని కుస్మసముద్రం గ్రామంలో యాసంగిలో రైతులు వేసిన పంటలను పరిశీలించి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు పండించిన పంటలను ఆన్లైన్‌లో నమోదు చేసుకున్న రైతులకి మాత్రమే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకోవడానికి అవకాశం ఉంటుందని కాబట్టి తప్పని సరిగా పంట నమోదు చేయించుకోవాలని చెప్పారు. వ్యవసాయ విస్తరణ అధికారి ఆన్లైన్‌లో నమోదు చేసిన పంట వివరాలను క్షేత్ర స్థాయిలో ఉన్న పంటల వివరాలతో పోల్చి చూసినారు. పంట వేసిన రైతుల వివరాలను తప్పని సరిగా ఫీల్డ్‌లో ఉండి నమోదు చేయాలని వ్యవసాయ విస్తరణ అధికారులను ఆదేశించారు.

## గిర్మాపూర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

పనులను ప్రారంభించిన ఎంపీటీసీ లొంకా నీలు నర్సిములు



సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న దృశ్యం.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(మార్చి01)ఃపెద్దేముల్ మండల పరిధిలోని గిర్మాపూర్ గ్రామంలో ఎంపీటీసీ లొంకా నీలు నర్సిములు గ్రామస్థులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ...... తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గ్రామాల అభివృద్ధి కి పెద్ద పీఠ వేస్తున్నాడు అని,ఎమ్మెల్యే సహకారం తో గ్రామానికి ఇంకా ఎన్ని నిధులు కావాలన్న తీసుక వచ్చి తన ఎంపీటీసీ పరిధిలో గల గ్రామాలను అభివృద్ధి చేస్తాను అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్మాపూర్ మాజీ సర్పంచ్ లొంకానర్సిములు, రాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సూరప్ప, వినోద్, అంజిలప్ప, రాములు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్ నగర్ పార్లమెంట్ స్థానం బీజేపీ పార్టీ బిసి అభ్యర్థి బండారు శాంతికుమార్‌కు కేటాయించాలి

**● బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సిములు**



దౌల్తాబాద్ మేజర్ న్యూస్(మార్చి 01)ః మండల కేంద్రంలోని చెన్నకేశవ పంక్షన్ హల్ లో బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గురువారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సిములు యాదవ్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ పార్లమెంట్ నుండి బీజేపీ ఎంపీ టికెట్ బిసిలకు కేటాయించాలని కోరారు. పాలమూరు పార్లమెంట్ పరిధిలో 60శాతం బిసి ఓటర్లు ఉన్నారని అన్నారు. బిసి అభ్యర్థి కి ఎంపీ టికెట్ ఇస్తే కచ్చితంగా గెలిప్పించుకుంటామని అన్నారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు అగ్రవర్ణ నాయకులకు ఎంపీ టికెట్ ఇచ్చే అవకాశలు ఉండడంతో బీజేపీ అధిష్టానం సామజిక వర్గాలను దృష్టిలో ఉంచుకొని బిసి అభ్యర్థికి టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నాయకులు రమేష్, శ్రీనివాస్, జగన్, పలు బిసి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లా ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

### -కాంగ్రెస్ యువనాయకుడు వనం లక్ష్మికాంత్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 1) ః అల్లా ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కాంగ్రెస్ యువనాయకుడు వనం లక్ష్మికాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల పరిధిలోని ఈర్లపల్లి గేట్‌సమీపంలో నూతనంగా నిర్మించిన జామియా మసీద్ ప్రారంభోత్సవంలో వనం లక్ష్మికాంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ దైవారాధన కలిగి ఉండి, సర్వమతాలను గౌరవిస్తూ ముందుకు సాగడమే నిజమైన దైవభక్తి అని అన్నారు. ఈకార్యక్రమంలో జామియా మసీద్ నిర్మాత దాత గయాసుద్దీన్, ఈర్లపల్లి మాజీ ఉపసర్పంచ్ కొల్లగల్ల స్వర్ణలతాభాస్కర్, మాజీ వార్డు సభ్యులు మోదినిషా, ఖాజా, ముస్లీం మత పెద్దలు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## సేవాలాల్ సేన మండల కమిటీ ఎన్నిక



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 01): కందుకూరు మండల సేవాలాల్ సేన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రఘురామ్ రాథోడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీమ్‌లాల్ పవార్, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ అధ్యక్షుడు విస్లావత్ శ్రీనునాయక్, జిల్లా ప్రధానకార్యదర్శి కొర్ర రాజునాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు కిషన్ నాయక్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటైన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా జర్పుల రవినాయక్, ప్రధానకార్యదర్శి కొర్ర రమేష్ నాయక్, గౌరవ అధ్యక్షుడు బానావత్ బాలు నాయక్, కార్యనిర్వహక అధ్యక్షుడు రమావత్ రవి నాయక్, ప్రచారకార్యదర్శి మూడావత్ గవర్ధన్ నాయ్, కోశాధికారి సబావత్ కృష్ణ నాయక్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ నాయఖ్, లోకేష్ నాయక్, మోతిలాల్ నాయక్, కొర్ర రాజు నాయక్, శంకర్ నాయక్, కార్యదర్శులు వాంకడావత్ వినోద్ నాయక్, సౌమ్య నాయక్, రామచంద్రానాయక్, జగన్,శ్రీను నాయక్‌లు ఎన్నుకున్నారు.

★రైతు సేన కమిటీ: అధ్యక్షుడుగా హట్యా నాయక్, సీతా నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్లా నాయక్,ఉపాధ్యక్షుడు పాత్లావత్ బన్సిలాల్ నాయక్, కార్యదర్శి లచ్చు నాయక్,

★సేవాలాల్ యువసేన అధ్యక్షుడు దేవేందర్ నాయక్, ప్రధానకార్యదర్శి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు అమరేందర్,జైపాల్ నాయక్, కృష్ణ నాయక్, గణేష్ నాయక్,వెంకటేష్ నాయక్, కార్యదర్శుల పత్లావత్ హరినాయక్, దేవ్‌సింగ్ నాయక్, సురేష్ నాయక్‌లను ప్రకటించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనకు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

### కొల్కులపల్లి మల్లు అనంతరాములు కాలనీలో రూ.10లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్లను పర్యవేక్షించిన ఎంపిటిసి సభ్యులు భట్టు కిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 01): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం పదేండ్ల కాలంగా సాగిన నియంత పాలన ముగిసి రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన ఆరంభమైందని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కొల్కులపల్లి ఎంపిటిసి సభ్యులు భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామిలను అమలుచేస్తూ మాట నిలుపుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనకు అన్నివర్గాల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామంలోని డాక్టర్ మల్లు అనంతరాములు కాలనీలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం నిధులు 10లక్షల రూపాయలతో స్థానిక సరాబు యాదయ్య ఇంటి నుండి ఏనుక లింగయ్య ఇంటి వరకు, అదే విధంగా ఆర్ అండ్‌బి రహదారి నుండి గుండమల్ల సత్తయ్య ఇంటి వరకు ఎన్నికల కోడ్‌కు ముందు ప్రారంభించిన రెండు సి.సి రోడ్ల నిర్మాణ పనులను శుక్రవారం పంచాయతిరాజ్ ఇంజనీరింగ్‌శాఖ డిప్యూటి ఇంజనీర్ శ్రీనివాస్‌రెడ్డి, మాడ్గుల మండల సహాయ ఇంజనీర్ సూర్యవంశీ, స్థానిక నాయకులతో కలిసి మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే రెండింటిని అమలుచేయగా ఇటీవల చేవేల్ల జనజాతర సభ వేదికగా మరో రెండు గ్యారంటీలను అమలుచేసి ప్రజల ఆధరాభిమానాలు కైవసం చేసుకుంటున్నట్లు తెలిపారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలోని 17 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ప్రజల అండదండలతో భారీ మెజార్టీని దక్కించుకొని ఘనవిజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సిసి రోడ్లను పర్యవేక్షించిన సమయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి వెంట కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులు పగడాల కృష్ణయ్య, పగడాల రాములు, జెనిగెల దుర్గాప్రసాద్, బుర్రి కరుణాకర్, సాత్వీజన్ తదితరులున్నారు.

## ఒకే నెలలో 4 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువతి

**- పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమని నిరూపణ - అభినందించిన కుటుంబ సభ్యులు**





కందుకూరు, మేజ్‌న్యూస్ ( మార్చి 01): తెలంగాణ ప్రభుత్వంలో గురుకుల బోర్డు విడుదల చేసిన ఫలితాలలో ఒకే నెలలో 4 ప్రభుత్వం ఉద్యోగాలు సాధించిన యువతి శభాష్ అనిపించింది. వివరాలలో వెళ్తే రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం నేదునూర్ గ్రామానికి చెందిన అర్ఫా గురుకుల విభాగంలో డిగ్రీ లెక్చరర్ (గణితం), జూనియర్ లెక్చరర్ (గణితం),పీజిటీ ( గణితం), టీజీటీ ( గణితం)లో ఉద్యోగాలు సాధించి ప్రభంజనం సృష్టించింది. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చనే నిరూపించిన అర్ఫా మాట్లాడుతూ...తన భర్త ఎండి సల్మాన్ ప్రభుత్వం ఉపాధ్యాయ వృత్తిలో ఉండి నన్ను ప్రోత్సహించడంతో తాను ప్రభుత్వ ఉద్యోగాలు సాధించినట్లు తెలిపారు. నా చిన్ననాటి కల నేరవేరినందుకు ఆనందంగా ఉందన్నారు. నేటి విద్యార్థులు విజ్ఞాన వంతులు చేయడానికి డిగ్రీ లెక్చరర్ ఉద్యోగం ఎంచుకున్నట్లు పేర్కొన్నారు. దీనితో అర్ఫాను కుటుంబ సభ్యులు అభినందించారు.

## మెగా డీఎస్సీ ప్రకటించడం పట్ల హర్షం

### వ్యక్తం చేసిన ఇమ్మిడి ప్రవీణ్ పటేల్



మహేశ్వరం,మేజర్‌న్యస్(మార్చి 1): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల శ్రేయస్సు కోసం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించడం పట్ల మహేశ్వరం మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు ఇమ్మిడి ప్రవీణ్ పటేల్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లగా ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగులకు తీపికబురును అందించారు. గత ప్రభుత్వం పేపర్ లీకులతో విసిగి చెందిన నిరుద్యోగులు ఉద్యోగాలు వ స్తాయా రావా అనే ఆవేదనలో ఉన్న క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెల్లడించిన డీఎస్సీ నోటిఫికేషన్‌తో నిరుద్యోగులకు ధైర్యాన్ని నింపిందని అన్నారు. ఈ దిశలోనే నోటిఫికేషన్ ప్రకటించడంతో రాష్ట్ర ప్రభుత్వానికి ,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నిరుద్యోగుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

## పేకాట ఆడుతూ ఎస్వోటీ పోలీసులకు పట్టుబడ్డ పేకాట రాయుళ్లు



మొయినాబాద్ మేజర్ న్యూస్ : పేకాట ఆడుతూ ఎస్వోటీ పోలీసులకు ఐదుగురు పేకాటరాయిలు పట్టుబడ్డ సంఘటన శుక్రవారం మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని హిమాయత్ నగర్ గ్రామ రెవెన్యూ పరిధిలో గండిపేట్ చెరువు సమీపంలో ఐదుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని పక్కా సమాచారం తెలుసుకున్న ఎస్ఓటి పోలీసులు పేకాట స్థావరం పై దాడి చేసి పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు వారిలో హిమైత్ నగర్ గ్రామానికి చెందిన మహేందర్ కె నాగేష్ బి మల్లేష్ ఎస్ శ్యామ్ ఎస్ రాజు లు ఉన్నారు వీరిలో మాజీ ఉపసర్పంచ్ షాబాద్ శ్యామ్ ఉండడం విశేషం వీరి నుండి 34,000 రూపాయల నగదు ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు ఎవరైనా సరే చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు.

## మాక్ పోలింగ్‌పై విద్యార్థులకు అవగాహన





ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (మార్చి 01): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాక్ పోలింగ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో పోల్కంపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎన్నికల నిర్వహణ మాక్ పోలింగ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం విద్యార్థులే ఎన్నికల అధికారులుగా, అభ్యర్థులుగా నామినేషన్ లు దాఖల చేయడం, పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు జారి చేసారు. పాఠశాలలో పూర్తిగా ఎన్నికల వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విజయ్ భాస్కర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రజలు ఏ విధంగా వినియోగించుకోవాలనేది విద్యార్థులకు మాక్ పోలింగ్ పై అవగాహన కల్పించారు. ఓటు హక్కు వచ్చిన ప్రతి పౌరుడు ఓటు వినియోగంపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో పోటీలో ఉన్న అభ్యర్థులు చేస్తున్న ప్రలోభాలకు లొంగకుండా ధైర్యంగా తాము ఎంచుకున్న అభ్యర్థికే ఓటు వేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్,ఇందిరా, సలీం, దత్తాత్రేయ, అశ్విని, విద్యార్థులు, పాల్గొన్నారు.

# ముగిసిన విగ్రహ ప్రతిష్ణ మహోత్సవాలు

- చీర్యాల్ ఆలయంలో ఇక నుండి భక్తులకు దర్శనం ఇవ్వనున్న శ్రీ గంగా భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి
- అతిథిగా సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ విట్టల్ దంపతులు



మహ పూర్ణహుతిలో పాల్గొన్న రాష్ట్ర ల్యాండ్ రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ విట్టల్ దంపతులు.



విగ్రహ ప్రతిష్ఠ అనంతరం స్వామివారికి అభిషేకాలు.

కీసర,మేజర్‌న్యూస్ః చీర్యాల్ శ్రీ లక్ష్మీనృసింహ్మ స్వామివారి ఆలయంలో ఇక నుండి శ్రీ గంగా భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామివారు దర్శనం ఇవ్వనున్నారు. ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, దర్మకర్త శ్రీహరిల సంకల్పంతో శ్రీ లక్ష్మీ నృసింహ్మ స్వామివారి ఆలయం వెనుకభాగంలో శ్రీ గంగా భ్రమరాంభికా మల్లిఖార్జున స్వామివారి ఆలయం నిర్మించిన విషయం తెలిసిందే. గత నాలుగు రోజుల పాటు జరుగుతున్న విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం శుక్రవారంతో ముగిశాయి. మల్లికార్జున స్వామి (శివలిం గం) గంగమ్మ వారు, బ్రమ రాంబికా అమ్మవారు, గణపతి, నందీశ్వరుడు, ధ్వజస్తం భం, శిఖరాలు, సతీసమేత నవ గ్రహాలు 36 మంది వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య ఆలయ ఫౌండర్- చైర్మన్ లక్ష్మీనా రాయణ గారి చేతులమీదుగా ప్రతిష్టాపన మహోత్స వం వైభవంగా జరిగింది. మహా పూర్ణాహుతి, త్రిశూల స్నా నం, శివలింగ ప్రతిష్ట అనంతరం స్వామివారికి పంచనది జలాలతో కుంభాభిషేకం, పంచామృతాలు మరియు వివిధ రకాల పండ్ల రసాలతో స్వామివారికి మొదటి అభిషేకం ఆలయ ఫౌండర్ - చైర్మన్ మల్లారపు లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ ప్రతిష్టాపన మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ల్యాండ్ రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ విట్టల్ దంపతులు హజరు కాగా వారికి ఆలయ సాంప్రదాయం ప్రకారం వేద పండితులతో కలిసి పూర్ణకంభం తో స్వాగతం పలికి స్వామివారి శేష వస్త్రాలు తీర్ధప్రసాదాలు అందజేసి ఘనంగా ఆశీర్వచనం అందించా రు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి, మూడుచిం తపల్లి జెడ్పీటీసీ సంగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సినియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, కీసర మండలం ఎంపీపీ ఇందిరా లక్ష్మీనారాయణ , కుషాయిగూడ ఎసిపి నరేష్‌రెడ్డి, కీసర సిఐ వెంకటయ్యలతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న ప్రతిఒక్కరికి శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



పండితుల మంతోచ్ఛరణాల మధ్య త్రీశూల స్నానం చేస్తున్న ఆలయ చైర్మన్ దంపతులు.

**ప్రతిష్ఠ మహోత్సవానికి సహకరించిన అందరికి దన్యవాదాలు... చైర్మన్ లక్ష్మీనారాయణ**

చీర్యాల్ శ్రీ లక్ష్మీనృసింహ్మ స్వామివారి ఆలయంలో ఐదు రోజుల పాటు జరిగిన శ్రీ గంగా భ్రమరాంభికా మల్లిఖార్జున స్వామివారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి సహకరించిన ప్రతిఒక్కరికి ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆలయ పరిసరాలను ఎప్పటి కప్పుడు శుభ్రంగా ఉంచిన పారిశుద్ధ్య కార్మి కులు, బందోబస్తు విషయంలో సహకరించిన పోలీస్ సిబ్బంది ,ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, ప్రచారానికి సహకరించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



చీర్యాల్ ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ.

# వికారాబాద్ జిల్లాకు తీవ్ర అన్యాయం చేసిన బీఆర్ఎస్

- వికారాబాద్ జిల్లా కు సాగునీరు కాంగ్రెస్‌తోనే సాధ్యం
- పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రాం మ్మోహన్ రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి.

పరిగి మేజర్ న్యూస్ (మార్చి 01)ః గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వికారాబాద్ జిల్లాకు సాగునీరు రాలేదని తీవ్ర అన్యాయం జరిగిందని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరిగి పట్టణంలోని ఆయన నివాసంలో జెడ్పి చైర్ పర్సన్, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి లతో కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కచ్చితంగా సాగునీరు అందిస్తామని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కేపి లక్ష్మి దేవి పల్లీ ప్రాంతాన్ని సందర్శనకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వెళ్తున్నట్లు తెలిపారు. ఆ ప్రాంతం లో ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాదయాత్ర ద్వారా గతం లో ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించిన విషయాన్ని గుర్తు చేశారు. రంగా రెడ్డి జిల్లా తెలంగాణకు గుండెకాయ లాంటి జిల్లాకు కూడా ఒక్క ఎకరానికి సాగునీరు ఇయ్యలేదని ఆరోపించారు. మేడి గడ్డ లో వేలాది కోట్లు దోచుకున్నారు కాబట్టి ఈ రోజు పరెలు వాస్తుందనీ నేడు ఏ ముఖం పెట్టుకొని కేటీఆర్ మెడిగడ్డకు వెళ్లారని ఆగ్రహించారు. రూ. 7 లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని దివాలా తీసిన రాష్ట్రాన్ని చేయిన ఘనత బీఆర్ఎస్ పార్టీ దని పేర్కొన్నారు.

అదే కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఒకటవ తేదీన కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీ హామీల మేరకు ఒక్కోటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత కరెంటు, రూ. 500 కే సిలిండర్ అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పుడు కేపి లక్ష్మి దేవి పల్లీ ప్రాజెక్ట్ స్థలం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో లో మెహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్యేలు పరిశీలనకు వెళ్తున్నారని వికారాబాద్ జిల్లా తరపున తాము కూడా వెళ్తున్నామని తెలిపారు. ప్రభుత్వం సాగునీరు ప్రజలకు ఇవ్వాలని ధృఢ సంకల్పంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలెపల్లి ఎల్లమ్మ దేవత పట్ల భక్తిని చాటుకున్న శివసత్తు దస్తప్ప



కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 1): తెలంగాణ రాష్ట్రంలో మినీ మేడారంగా పిలవబడే కొడంగల్ నియోజకవర్గంలోని పోలెపల్లి ఎల్లమ్మ జాతర ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.

ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన సిడె కార్యక్రమంలో కొడంగల్ పట్టణంలోని గాంధీనగర్ కాలనీకి చెందిన దస్తప్ప ఎల్లమ్మ దేవతా విగ్రహాన్ని తలపై పెట్టుకొని ఆలయం చుట్టు ప్రదక్షిణ చేస్తూ తన భక్తిని చాటుకున్నాడు. ప్రతీ సంవత్సరం జాతర ఉత్సవాల్లో అమ్మవారి విగ్రహంతో సిడె ముందు నడుస్తూ ఆలయం చుట్టు ప్రదక్షిణతో తన భక్తిని చాటుకుంటు న్నాడు. ఆలయం చుట్టు ప్రదక్షిణ చేస్తున్న సమయంలో అమ్మవారి విగ్రహంపై భక్తులు పసుపు, కుంకుమ చల్లుతూ ఎల్లమ్మ తల్లీ చల్లంగా చూడమ్మా అంటూ వేడుకున్నారు.



# నర్సాపూర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న దృశ్యం.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(మార్చి01)ఃపెద్దేముల్ మండల పరిధిలోని నర్సాపూర్ గ్రామంలో 5 లక్షల ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను గ్రామస్థులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు నడిపిస్తామని,గ్రామానికి కావలసిన ఇంకా ఎన్ని నిధులనైనా ఎమ్మెల్యే సహకారం తో తీసుక వస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆనంద్, ఉప్పర వీరేశం, ఉప్పర హనుమంతు, ఉప్పర రవీందర్, ఎన్నారం మల్లేశం, మహిపాల్ రెడ్డి, బోయిని వెంకటయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర ఇంగ్లీష్ పరీక్ష

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 01)ఃకుల్కచర్లలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం మొదటి సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష జరిగింది. రామలింగేశ్వర కళాశాలలో 285 మంది విద్యార్థుల కు గాను 16 ఆబ్సెంట్ అయ్యారని ప్రిన్సిపల్ కామేశ్వరి తెలిపారు. వివేకానంద కళాశాలలో 217 మంది విద్యార్థులకు గాను 11 ఆబ్సెంట్ అయ్యారనీ ప్రిన్సిపల్ రాములు తెలిపారు. పరీక్ష కేంద్రాలను తహసీల్దార్ మురళీధర్, ఎంఇఓ హాబీబ్ హమ్మద్‌లు పరిశీలించారు.

# అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 01)ః అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న కలప లారీని పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అన్వేష్ కుమార్ రెడ్డి తెలిపారు. వివరాల ప్రకారం కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామ సమీపంలో మంచాల్ మండలానికి చెందిన కోర్ర హనుమంతు అనే వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా లారీలో అక్రమంగా తరలిస్తున్న కలప లారీని పట్టుకొని లారీని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన కేసులో ముగ్గురికి జైల్ శిక్ష

- వెయ్యి జరిమానా
- తీర్పు చెప్పిన మెజిస్ట్రేట్ అశోక్



తాండూరు మేజర్ న్యూస్ (మార్చ్ 01) తాండూరు పట్టణంలో పట్టుబడిన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఉన్న ముగ్గురు వ్యక్తులకు రెండు రోజుల పాటు జైల్ శిక్ష పడింది తాండూరు వికారాబాద్‌కు చెందిన జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నామల అశోక్ తాండూరు కోర్టులో తీర్పు వెల్లడించారు మద్యం సేవించి వాహనాలు నడిపిన టౌన్‌లోని చెందిన నరేందర్, నరేష్, ఇందిరానగర్ కు చెందిన ఉ శ్యనప్పలకు ఒక్కొక్కరికి ఒక్క వేయ్యి రూపాయాల జరిమానాలతొ పాటు రెండు రోజుల పాటు జైల్ శిక్ష పడింది అని తాండూరు టౌన్ సిఐ సంతోష్ కుమార్ శుక్రవారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు మద్యం సేవించి వాహనాలు నడిపితే ఇలాంటి పరిస్థితి జరుగుతుంది అని ఆయన చెప్పారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

• మార్చి 3న 0-5 వయస్సు గల తమ పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలి
• జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



మాట్లాడుతున్న కలెక్టర్ సి.నారాయణ రెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి01)ః మార్చి 3 వ తేదీన 0- 5 వయస్సు గల తమ పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి కోరారు. శుక్రవారం నాడు ఆయన కాన్ఫరెన్స్ హాలులో పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమ ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. మార్చి 3వ తేదీ ఆదివారం నాడు జాతీయ పోలియో దినోత్సవం (నేషనల్ ఇమునైజేషన్ డే) పురస్కరించుకొని జిల్లాలో పల్స్ పోలీయో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో 89,903 మంది 0- 5 సంవత్సరాల లోపు చిన్నారులను గుర్తించడం జరిగిందని, వీరందరికి 566 పోలియో కేంద్రాల ద్వారా 1132 మంది సిబ్బందిని, 57 మంది రూట్ సూపర్వైజర్లను నియమించడం జరిగిందని తెలిపారు. 25 మొబైల్ టీములు పనిచేస్తాయని తెలియజేస్తూ, వీటితోపాటు బస్ స్టాండ్, రైల్వే స్టేషన్, జన సమూహాలు అధికంగా ఉండే ట్రాన్సిస్ట్ ప్రాంతాలను,హై రిస్క్ ఏరియాలను గుర్తించడం జరిగిందని, 0 -5 వయసు గల చిన్నారులు ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. మార్చి 3 వ తేదీన జరిగే ఇమ్యూనైజేషన్ కార్యక్రమంలో మిగిలిన చిన్నారులకు మరుసటి 4, 5 తేదీలలో ఇంటింటికి తిరిగి పోలీయో చుక్కలను వేయడం జరుగుతుందని, 0-5 సంవత్సరాల వయసు గల తమ చిన్నారులకు పల్స్ పోలియో చుక్కల మందు వేయించాలని, వ్యాక్షిన్ నిలువ ఉన్న ప్రాంతాలలో నిరంతర విద్యుత్ సౌకర్యం ఉండేలా సంబధిత అధికారినిఆయన ఆదేశించారు. అంగన్ వాడి సెంటర్లలో ఉండే పిల్లల అందరికి పల్స్ పోలియో చుక్కలు వేయించాలని సంబంధిత అధికారికి ఆదేశించారు. ప్రతి గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమం పై టాం టాం ద్వార ప్రజలందరికి తెలిసేలా చాటింపు వేయించాలని, పోలియో నివారణకు అధికారులు అందరు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. పల్వన్ కుమార్, జిల్లా పరిషత్ సి.ఇ.ఓ. సుదీర్, డిపి ఓ, మున్సిపల్ కమిషనర్, విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలను కాపీయింగ్‌కు తావునీయకుండా కఠినంగా నిర్వహించాలి

• జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి • అనంతగిరిపల్లిలోని గురుకుల కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్



అనంతగిరిపల్లిలోని గురుకుల కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని సందర్శిస్తున్న కలెక్టర్ నారాయణ రెడ్డి.

వికారాబాద్,మేజర్‌న్యూస్(మార్చి01)ః ఇంటర్మీడియట్ పరీక్షలను కాపీయింగ్‌కు తావునీయకుండా కఠినంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. శుక్రవారం అనంతగిరిపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ఆంగ్ల పరీక్ష జరుగుతున్న నేపథ్యంలో పరీక్ష కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ పరీక్ష కేంద్రంలో 318 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా 13 మంది పరీక్షలకు గైర్హాజరు అయ్యారని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఇంటర్ పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని, విద్యార్థులు కాపీయింగ్ కు పాల్పడకుండా ఇన్విజిలేటర్లు కఠినంగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు. ఇన్విజిలేటర్స్, చీఫ్ సూపరిం టెండెంట్ పరీక్ష కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ పరీక్షలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# దేవాదాయ భుములు అన్యాక్రాంతం కాకుండా చూడాలి

జిల్లా కలెక్టర్, మండల తహసీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన గ్రామస్థులు



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్థులు

మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 01) : మండలంలోని ఆరుట్ల గ్రామ రెవెన్యూ పరిధిలో ప్రస్థుత సర్వే నంబర్ 1581, 1582లో గల దేవాదాయ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని ఆ గ్రామ మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్దన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్థులు శుక్రవారం జిల్లా కలెక్టర్, మండల తహసీల్దార్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుత సర్వే నంబర్ 1581, 1582 లో 12.12 ఎకరాల విస్తీర్ణం భూమి దేవాదాయ ధర్మ దాయ శాఖకు చెందిన ఈ భూమిని కొంత మంది పూజారులు, దళారులు రెవెవ్యూ అధికారులతో కుమ్మక్కై పూజారుల పేరు మీద తప్పుడు పాస్‌బుక్‌లు తయారు చేసి దళారులకు విక్రయించారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. మా దృష్టికి రాగానే పూజారులను, కొనుగోలు చేసిన వ్యక్తులను పిలిపించి ఈ భూములు దేవాదాయ శాఖకు చెందిన భూములని, ఈ భూముల విషయంలో ఎలాంటి లావాదేవీలు జరుపవద్దని ఇదే వరకే తెలియజేశామని గ్రామస్థులు తెలిపారు. అయినప్పటికి కూడా పూజారులు, కొనుగోలు దారులు ఇద్దరూ కలిసి కోర్టులను తప్పుదోవ పట్టించి ఏదో విధంగా ఆ భూములను కాజేయాలని కుట్రలు పన్నుతున్నారన్నారు. ఈ దేవాదాయ భూములను అమ్మిన వారిపై, కొనుగోలు చేసిన వారిపై , నకిలీ పత్రాలు సృష్టించిన వారిపైన కూడా చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని తెలిపారు. వినతిపత్రం అందించిన వారిలో ఎంపీటీసీ కావలి శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ పాండాల జంగయ్య గౌడ్, గ్రామస్థులు కంబాలపల్లి భాస్కర్, గుడ్డిమల్ల చంద్రయ్య, యాదయ్య, నరహరి తదితరులు ఉన్నారు.



# ధరణి ధరకాస్తులు వెంటనే పరిష్కరించాలి

జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



షామిర్ పేట,మేజర్ న్యూస్ (మార్చి,01): ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ధరణి సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం మార్చి 1 వ తేదీ నుండి 9 వరకు నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా శామీర్ పేట లోని తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. నిర్ణీత గడువు లోపు ధరణి పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బృందాల పనితీరును పరిశీలించారు. రికార్డులను పరిశీలించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శామీర్పేట తహశీల్దార్ యాదగిరి రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అవినీతి అధికారులపై కేఎల్ఆర్ ఆగ్రహం

మున్సిపల్,పోలీసు రెవిన్యూ అధికాలపై నిఘా



మహేవ్వరం,మేజర్‌న్యూస్(మార్చి1): అవినీతికి పాల్పడిన అధికారులపై కాంగ్రెస్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుదని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. మున్సిపల్ ,పోలీస్ రెవిన్యూ శాఖలో పనిచేస్తున్న కొంతమంది అధికారులు విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్నారని కాంగ్రెస్ నాయకులు కెఎల్ఆర్ దృష్టికి తీసుకువచాచరు. దీనిపై కెఎల్ఆర్ స్పదిస్తూ ..అవినీతి అధికారులను ఏసీబీకి పట్టిస్తే కెఎల్ఆర్‌ట్రస్టునుండి లక్ష రూపాయాల బహుమతి ఇస్తామని బహిరంగ ప్రకటన చేశారు. అధికారులు ప్రజలకు పారదర్శకంగా పని చేయాలని అన్నారు.

# రేపే మల్లన్న కళ్యాణం

వేలాధిగా తరళి రానున్న భక్తులు.



మణికొండ, మేజర్ న్యూస్ (మార్చి 1)ః మణికొండ మున్సిపల్‌లోని శ్రీ శ్రీ శ్రీ మణికొండ మల్లన్న స్వామి దేవాలయంలో ఆదివారం మల్లన్న కళ్యాణం ఉంటుందని ప్రతి ఒక్కరు పాల్గొనాలని శ్రీ శ్రీ బీరప్ప మల్లన్న దేవాలయం కమిటి కురుమ సంఘం వారు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం సాయంత్రం సాయంత్రం గంగకు పోవుట మరియు ఆదివారం ఉదయం 9 గంటలకు కొట్నం, 11.32 నిమిషాలకు మల్లన్న లగ్నము, మధ్యాహ్నం 1గంటలకు అన్నదానం ఉంటుందని, 2.30గ ంటలకు అగ్నిగుండం తొక్కుట, సాయంత్రం ఎల్లమ్మ బోనాలు ఉంటాయన్నారు. అలాగే సోమవారం 12 గంటల నుండి ఒబి బియ్యం అన్నదానం నిర్వహిస్తామని అన్నారు. ఈ కళ్యాణ మహోత్సవంలో ప్రతి ఒక్క భక్తుడు పాల్గొని దర్శన భాగ్యం పోందాలని అన్నారు.

# ఈ నెల 9 వరకు ధరణి స్పెషల్ డ్రైవ్

• జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 01)ః రైతులకు సంబంధించి దరఖాస్తులు ధరణి మాడ్యూల్ ధరణి డ్రైవ్ నడుస్తుందని, ఈ నెల 9 వరకు పూర్తి చేసే విధంగా రెవిన్యూ శాఖ చర్యలు తీసుకుం టుందని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. అదేవిదంగా వివిధ అంశాలపై సంబంధిత అధికారులతో వివిధ పనుల పురోగతి పై మాట్లాడారు. అదేవిధంగా జిల్లాలో జరిగే ఇంటర్ మీడియట్ పరిక్షలు ఎలాంటి పొరపాట్లు జరుగకుండా మిగతా పరీక్షలు అన్ని సజావుగా జరిగేలా చూడాలని అధికారులకు సాయంత్రం టేలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదేశించారు. మొబైల్ ఫోన్‌లకు ఆస్కారం ఇవ్వవద్దు, ఏంపిడిఓలు, ఏంపిఓలను స్పెషల్ అధికారులుగా నియమించడం జరిగిందని,ఒక సెంటర్‌కు ఒకరిని నియమించడం జరిగిందని,పరీక్ష జరుగుతున్నపుడు పరీక్ష సెంటర్‌లో ఉండి పర్యవేక్షించాలని, విద్యార్థులు, ఇన్విజిలెటర్లు మాల్ ప్రాక్టీస్ కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# తాండూరులో కామ కీచక డాక్టర్‌పై కేసు నమోదు

ఎట్టకేలకు కేసు చేసిన పోలీస్‌లు

తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 01)ః తాండూరు పట్టణములో నగ్న వీడియోలు వైరల్ చేసిన శృంగార రాసలీలల కామ కీచక డాక్టర్ పై పోలిస్ లు ఎట్టకేలకు శుక్రవారం నాడు కేసు నమోదు చేశారు. తన దగ్గర పనిచేసే నర్స్‌తొ నగ్నంగా సెక్స్ చేసున్న దృశ్యాలను చిత్రీకరించిన వీడియోలు వైరల్ చేసిన సంగతి తెలిసిందే ఈ వీడియోలు వైరల్ కావడంతో ఎక్కడ చూసినా రచ్చ రచ్చ జరిగింది. ఈ సంఘటన గురించీ మొదటగా సూర్య దిన పత్రికలో వరుసగా కథనాలు వచ్చాయి ఎట్టకేలకు పోలిస్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అవుశాపూర్‌లో ఏయూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఓటరు ప్రతిజ్ఞ

ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 01):నా ఓటు దేశం కోసమే అంటూ అనురాగ్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ వాలంటీర్లు ధత్తత గ్రామం అయిన ఔషపూర్ లో ర్యాలీ నిర్వహించారు. ఓటర్ ప్రతిజ్ఞ నిర్వహించారు ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి నవీన్ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీ అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద ఓటు ప్రాముఖ్యతను స్కిట్ రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకురాలు సుస్మిత ప్రియాంక, 50 మంది వాలంటీర్లు పాల్గొన్నారు.



# మహిళలు ఆర్థికంగా ఎదగాలి



● తాండూర్ నియోజకవర్గ మహిళ కన్వీనర్ శకుంతల దేశ్ పాండే

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 01): తాండూరు నియోజకవర్గంలో నిరుపేద మహిళ, యువతి, లకు రోహిత్ అన్న మహిళ చేయూత కార్యక్రమము ద్వారా తాండూర్ యాలాల్, బషీరాబాద్, పెదేముల్ కోట్ పల్లి, తాండూరు మండల, పట్టణాలలో సుమారు 365మంది మహిళలకు కుట్టు మిషన్, మగ్గం వర్క్, ఎంబ్రాయిడింగ్ లపై శిక్షణ అందించడం జరిగిందని టిఆర్ఎస్ పార్టీ తాండూర్ నియోజకవర్గ మహిళా కన్వీనర్ శకుంతల దేశ్ పాండే తెలిపారు. శుక్రవారం తాండూరు మండల పరిధిలోని గౌతాపూర్ గ్రామంలో తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మహిళలు స్వయం ఉపాధి పొందుతూ ఇతరులకు ఆదర్శంగా నిలువాలని సంకల్పంతో రోహిత్ అన్న మహిళ చేయూత కార్యక్రమం కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. పెద్దముల్ మండలం 40 మంది మహిళలకు టైలరింగ్ మగ్గం వర్క్, యాలల మండలం పగిడియాల్ లక్ష్మీనారాయణపూర్ 80 మంది మహిళలకు, తాండూరు మండలంలో 40 మంది మహిళలకు, బషీరాబాద్ మండలం ఏక్ మై గ్రామాలలో 120 మంది మహిళలకు శిక్షణ అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఈనెల 8 న మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని తాండూరు మండలం గౌతాపూర్ గ్రామంలో ఫుడ్ ప్రాసెసింగ్ కార్యక్రమాన్ని అపర్ణ ఫుడ్ ప్రోడక్ట్ లిమిటెడ్ సనీస్థ ద్వారా ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళలు తన కుటుంబాన్ని ఆర్థికంగా ఎదిగేందుకు వారికి ప్రోత్సహించి రోహిత్ అన్న మహిళ చేయూత కార్యక్రమంలో శిక్షణ అందిస్తామని పేర్కొన్నారు. ఇలలు తన కాలపై ఆర్థికంగా తన కాలపై తను నిలబడెందుకు ఈ కార్యక్రమం ఎంతో తోడుపాటు అవుతుందని తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ కార్యక్రమంలో స్వచ్ఛమైన ప్రోటీన్ కలిగిన ఆహార పదార్థాలను అందించడం జరుగుతుందని తెలిపారు.

# రౌడీ షీటర్స్ చట్టావ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు

● వికారాబాద్ సీఐ నాగరాజు



వికారాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 01): రౌడీ షీటర్స్ అసాంఘిక, చట్టావ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠినమైన చర్యలు ఉంటాయని సీఐ నాగరాజు అన్నారు. శుక్రవారం వికారాబాద్ పోలీస్ స్టేషన్‌లో పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్స్ లకు కౌన్సిలింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రౌడీ షీటర్స్ చెడు ప్రవర్తనను మార్చుకొని సత్ప్రవర్తనతో నడుచుకోవాలన్నారు. వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ని ప్రజలకు భయభ్రాంతులకు గురిచేసిన, కబ్జాలు, ఏదైనా చట్ట వ్యతిరేకమైన పనులకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎవరైతే తమ ప్రవర్తనను మార్చుకోకుండా చట్ట వ్యతిరేకమైన పనులకు చేస్తే వారిపైన పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. రౌడీ షీటర్స్ నేరాల సంబంధిత కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా తమ భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దు, వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక, చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని తెలిపారు. రౌడీ షీటర్స్ ఎవరినైనా ఇబ్బంది పెట్టినట్టు పిర్యాదు అందితే చర్యలు తీవ్రంగా ఉంటాయని, రౌడీ షీటర్స్ కదలికలపైన పోలీస్ అధికారుల నిఘా ఉందనే విషయాన్నీ గుర్తించుకోవాల న్నారు. రాత్రి సమయం లో పెట్రో, బ్ల్యూ కోల్ట్స్ పోలీస్ అధికారుల ద్వారా రౌడీ షీటర్స్ నివసించే ప్రాంతాలలో నిఘా పెట్టడం జరుగుతుందన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయంగా కౌన్సిల్ కృషి

● పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి

● 22 కోట్ల 36 లక్షల అంచనా బడ్జెట్‌కు కౌన్సిల్ ఏకగ్రీవ ఆమోదం




సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి 01) : మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధే ధ్యేయంగా కౌన్సిల్ నిరంతరం కృషి చేస్తుందని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ సమావేశం మందిరంలో 2024-2025 అంచనా బడ్జెట్ సమావేశం చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ మేరకు 2024-2025 సంవత్సరానికి గాను అంచనా ఆధాయం 22 కోట్ల 41 లక్షల 89 వేలు ఉండగా అంచనా వ్యయం 22 కోట్ల 36 లక్షల 3 వేల రూపాయల బడ్జెట్‌తో పాటు శానిటేషన్ వాహణాల నిర్వాహణ, రైడింగ్ వెహికల్స్‌కు కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ మున్సిపాలిటీని కౌన్సిల్ సమిష్టి కృషితో ఇప్పటి వరకు ఎంతో అభివృద్ధి చేశామని, మరింత అభివృద్ధికి కౌన్సిల్ కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం మున్సిపాలిటీ కార్మికులకు కొత్తగా తడి పొడి చెత్త డబ్బాలు, గొడ్డళ్ళు, కొడవళ్ళు, పారలు, గ్లౌజ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కౌన్సిలర్లు గొంగళ్ళ మహేష్, సింగిరెడ్డి సాయిరెడ్డి, బాలగోని వెంకటేష్ గౌడ్, బెజ్జంకి హరిప్రసాద్ రావు, సుర్వి రవీందర్, మోటుపల్లి పోచమ్మ, అబ్బవతి సరిత, బద్దం మమత, కో ఆప్షన్ సభ్యులు అక్రమ్ అలీ, దాసరి శంకర్, మున్సిపాలిటీ ఏఈ నరేష్ కుమార్, శానిటరీ ఇన్స్‌ఫెక్టర్ వాణి, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న కౌన్సిల్ సభ్యులు.

# అమరవీరులకు నివాళ్లు అర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

వికారాబాద్ మేజర్ న్యూస్ (మార్చి 01):
ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనలో ఎమ్మార్పీఎస్ ఉద్యమకారులు ఉద్యమమే ఊపిరిగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ లక్ష్యంగా తమ ప్రాణాలను త్యాగం చేసి అసువులు బారిన మాదిగ అమరవీరులకు వికారాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ మరియు ఎం ఎస్ పి జిల్లా కమిటీ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాదిగ కురవృద్ధులు రాజలింగం, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి .ఆనంద్ మాట్లాడుతూ... ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో అసువులు బారిన అమరుల త్యాగాలు వృధా కావు అవి త్వరలోనే సాధ్యమైతాయని తెలియజేస్తూ వారిని స్మరించుకుంటూ వాళ్ల కుటుంబ సభ్యులకు మాదిగ జాతి మొత్తం తోడు ఉంటదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ మహిళా నాయకురాలు పుష్ప రాణి, మహాజన సౌషలిస్టు పార్టీ వికారాబాద్ మండల ఇన్చార్జి మల్లేష్, మాదిగ లాయర్స్ ఫెడరేషన్ నాయకులు చంద్రశేఖర్, మరియు శ్రీనివాస్, లోక్ జనశక్తి పార్టీ వైస్ ప్రెసిడెంట్ మిద్దె రాములు, ముస్లిం నాయకులు అన్వర్, అజీజ్, నరసింహారెడ్డి, బీసీ నాయకులు చంద్రశేఖర్, మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు పి నర్సింలు, కార్మిక నాయకులు శంకర్, గోవర్ధన్, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.



నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

# ఘనంగా షేక్ సాహెబ్ పహాడి దర్గా గంధోత్సవం



దర్గా గంధోత్సవంలో పాల్గొన్న ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, మైనారిటీ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 1): షేక్ సాహెబ్ పహాడి దర్గా గంధోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కొడంగల్ పట్టణంలోని కోస్గి రోడ్డులో గల షేక్ సాహెబ్ దర్గా గంధోత్సవం సందర్భంగా శుక్రవారం సాయంత్రం కొడంగల్ పట్టణంలోని మహిబూబ్‌సుభానీ దర్గాలో మైనారిటీ నాయకులు ఎస్ఎం.గౌసన్, దర్గా కమిటీ నిర్వాహకులు షేక్ షఫీ అహ్మద్ బిన్ ఘాజీ ఖాద్రీల ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అక్కడి నుంచి గంధోత్సవంతో ఊరేగింపుగా దర్గాకు చేరుకొని ప్రార్థనలు నిర్వహించారు. గంధోత్సవ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, ఎన్గుల భాస్కర్, మైనారిటీ నాయకులు ఆసిఫ్‌ఖాన్, కరీం అష్రఫీ, సలీం తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ఎల్లమ్మ దేవతా సిడె కార్యక్రమం

## వేలాదిగా తరలి వచ్చిన భక్తులు



పోలెపల్లిలో సిడె కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (మార్చి 1): దుద్యాల మండలంలోని పోలెపల్లి ఎల్లమ్మ జాతర ఉత్సవాలు అంగరంగవైభవంగా కొనసాగుతున్నాయి. జాతర ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారి సిడె కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎల్లమ్మ తల్లీ కరుణించవమ్మా అంటూ భక్తులు గవ్వల బండారం చల్లుతూ అమ్మవారిని వేడుకున్నారు. సిడె తొట్టెల్లో అమ్మవారి విగ్రహాన్ని ఉంచి ఆలయం చుట్టు ప్రదక్షిణ చేయిస్తున్న క్రమంలో వేలాది మంది భక్తులు అమ్మవారి దర్శనంతో పరవశించిపోయారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం అమ్మవారి నామస్మరణతో మారుమోగింది. సిడె ప్రదక్షిణ జరుగుతున్న సమయంలో భక్తులు బిందెలతో నీళ్లు చల్లుతూ పాడి పంటలు బాగా పండి గ్రామాలు సుభిక్షంగా ఉండాలని తల్లిని వేడుకున్నారు. ఉత్సవాల్లో సుదూర ప్రాంతాల నుంచి తరలి రావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసోయింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ ఏదుల జయరాములు, ఈవో రాజేందర్‌రెడ్డి ఏర్పాట్లు చేశారు.

# ఏయూలో హీటింగ్ వెంటిలేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్‌పై గెస్ట్ లెక్చర్



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 01):
మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల అనురాగ్ యూనివర్సిటీ లో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో ఇండియన్ సొసైటీ ఆఫ్ హీటింగ్ రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్ ఇంజనీర్స్ క్లబ్ ఆధ్వర్యంలో హీటింగ్ వెంటిలేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్‌పై ఎం.చంద్ర శేఖర్, డైరెక్టర్ ధనుష్ ఇంజనీరింగ్ సర్వీసెస్ ప్రసంగించారు. హెచ్.వి.ఎ.సి ప్రయోజనాలు మరియు ఉపాధి అవకాశాల పై విద్యార్థులకు వివరించి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ విభాగ అధిపతి ప్రొఫెసర్ కె.శ్రీనివాస చలపతి, ప్రొఫెసర్లు ఎస్. మధు,సరిత, అసిస్టెంట్ ప్రొఫెసర్లు అరుణ్ రెడ్డి, నీరజ,సందీప్ కుమార్ మరియు ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.